

2

RNI NO.TELTEL/2023/87655

# దీక్ష ప్రభ

తెలుగు దినపత్రిక

14-02-2026
శనివారం, హైదరాబాద్

సంపుటి: 03 । సంచిక: 319
పేజీలు: 04 । వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్

FOLLOW:
https://epaper.deekshaprabhadaily.com



# కాంగ్రెస్ హవా

## 66కిపైగా స్థానాల్లో అధికారపార్టీ జయకేతనం

సార్వత్రిక సమరాన్ని తలపించిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. రాత్రి 10 గంటల వరకు వెలువడిన ఫలితాల్లో అధికార పక్షం అత్యధిక మున్సిపాలిటీలపై జెండా ఎగురవేసింది. మొత్తం 116 పురపాలికలు, 7 నగరపాలికల్లో.. 70 మున్సిపాలిటీలను, 4 కార్పొరేషన్లను తన ఖాతాలో వేసుకుంది. బీఆర్ఎస్ 13 మున్సిపాలిటీలను గెలుచుకుంది. ఫార్వర్డ్ బ్లాక్ వడ్డేపల్లి మున్సిపాలిటీని సొంతం చేసుకుంది. బీజేపీ రెండు కార్పొరేషన్లో సత్తా చాటగా.. సీపీఐ అనూహ్యంగా కొత్తగూడెం కార్పొరేషన్‌పై ఎర్రజెండాను ఎగురవేసేందుకు సిద్ధమవుతోంది.

- నాలుగు కార్పొరేషన్లలో సంచలన విజయం
- 36 మున్సిపాలిటీల్లో హంగ్
- 13 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్
- అనూహ్యంగా పుంజుకున్న బీజేపీ
- కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయం జెండా!
- కొత్తగూడెం గడ్డపై ఎర్రజెండా !
- వడ్డేపల్లి మున్సిపాలిటీ ఏఐఎఫ్‌బీ కైవసం
- మున్సిపల్ ఎన్నికల్లో కవిత బోణీ..

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** సార్వత్రిక సమరాన్ని తలపించిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. రాత్రి 10 గంటల వరకు వెలువడిన ఫలితాల్లో అధికార పక్షం అత్యధిక మున్సిపాలిటీలపై జెండా ఎగురవేసింది. మొత్తం 116 పురపాలికలు, 7 నగరపాలికల్లో.. 70 మున్సిపాలిటీలను, 4 కార్పొరేషన్లను తన ఖాతాలో వేసుకుంది. బీఆర్ఎస్ 13 మున్సిపాలిటీలను గెలుచుకుంది. ఫార్వర్డ్ బ్లాక్ వడ్డేపల్లి మున్సిపాలిటీని సొంతం చేసుకుంది. బీజేపీ రెండు కార్పొరేషన్లో సత్తా చాటగా.. సీపీఐ అనూహ్యంగా కొత్తగూడెం కార్పొరేషన్‌పై ఎర్రజెండాను ఎగురవేసేందుకు సిద్ధమవుతోంది. ఇక కాంగ్రెస్ అత్యధికంగా మున్సిపాలిటీల్లో పాగా వేయగా... ఆ తర్వాత స్థానంలో హంగ్ ఏర్పడటం గమనార్హం. స్వతంత్రుల పోటీతో 36 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. దీంతో ఆ స్థానాలను ఎలాగైనా దక్కించుకుని.. ఛైర్మన్ పీఠాన్ని వశం చేసుకోవాలని పార్టీలు వ్యూహ ప్రతివ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే గెలిచిన కౌన్సిలర్లు చేజారకుండా కాపాడుకోవడమే కాకుండా.. స్వతంత్రులు, ఇతర పార్టీ కౌన్సిలర్లను తమవైపు తిప్పుకునే ఎత్తులు వేస్తున్నాయి.

**వడ్డేపల్లి మున్సిపాలిటీ ఏఐఎఫ్‌బీ కైవసం**

మొత్తం 116 మున్సిపాలిటీల్లోని 2,582 వార్డులకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 1347 వార్డుల్లో విజయం సాధించింది. అదే సమయంలో 116 మున్సిపాలిటీలకు గానూ 64 మున్సిపాలిటీల్లో హస్తం పాగా వేసింది. ఆ తర్వాత.. బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీ 717 వార్డులను గెలుచుకుంది. ఇక బీఆర్ఎస్ 13 మున్సిపాలిటీల్లో గులాబీ జెండాను ఎగురవేసింది. మరోవైపు.. బీజేపీ 261 వార్డుల్లో విజయం సాధించింది. ఇండిపెండెంట్ అభ్యర్థులు ఏకంగా 256 వార్డుల్లో జయకేతనం ఎగువేశారు. ఇక.. 38 మున్సిపాలిటీల్లో ఏ పార్టీ పూర్తి మెజారిటీ వార్డులను గెలుచుకోకపోవడంతో అక్కడ హంగ్ ఏర్పడింది. అదే సమయంలో మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ (ఏఐఎఫ్‌బీ) కైవసం చేసుకోవడం గమనార్హం.

**కరీంనగర్‌పై కాషాయ జెండా**

మరోవైపు.. 7 కార్పొరేషన్లకు సంబంధించి ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగింట్లో విజయం సాధించింది. మంచిర్యాల, రామగుండం, నల్గొండలో విజయం సాధించింది. ఇక కొత్తగూడెం కార్పొరేషన్‌లో 60 డివిజన్లు ఉండగా కాంగ్రెస్, సీపీఐలకు చెరో 22 స్థానాలు వచ్చాయి. దీంతో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ ఛైర్మన్ ఎన్నిక తీవ్ర ఉత్కంఠగా మారింది. సీపీఐకి మద్దతు ఇస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ ప్రకటించడంతో రాష్ట్ర రాజకీయాలు మిగతా2లో...

## ప్రభుత్వంపై ప్రజలకు అచంచల విశ్వాసం

- ఆ విశ్వాసాన్ని ఈ ఎన్నికల ఫలితాలతో చాటిచెప్పారు
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం
- పారదర్శక పాలనకు పునరంకితం
- కార్యకర్తల శ్రమే ఈ విజయానికి మూలం
- ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి ధన్యవాదాలు



2

## కరీంనగర్ కోటపై కాషాయ జెండా

- బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- హైదరాబాద్‌లో బరాబర్ గెలుస్తాం!
- రేవంత్ రెడ్డికి అదే మరణశాసనం
- ఒవైసీ కళ్లలో ఆనందం కోసమే జీహెచ్ఎంసీ ముక్కలు
- కరీంనగర్ విజయం మహాశక్తి అమ్మవారికి అంకితం




2



## నల్గొండ జిల్లాలో హస్తం హవా

- కార్పొరేషన్‌తో సహా జిల్లావ్యాప్తంగా మున్సిపాల్టీల్లో హవా
- కాంగ్రెస్ గెలుపుపై మంత్రి కోమటిరెడ్డి హర్షం
- హైదరాబాదుకు దీటుగా అభివృద్ధి చేస్తాం
- క్లాక్‌టవర్ సెంటర్ సాక్షిగా బృహత్తర ప్రణాళికలు
- ఇకపై ప్రతి డివిజన్‌లో ప్రజా దర్బారు
- బీఆర్ఎస్ ఓటమిని ఒప్పుకోవాలని సూచన

2



2

## రోడ్డు ప్రమాద బాధితుల కోసం 'పీఎం-రాహత్' పథకం

రూ. 1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స

లక్‌పత్ దీదీ టార్గెట్ 6 కోట్లకు పెంపు

వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి రూ.2 లక్షల కోట్లకు రెట్టింపు

'సేవా తీర్థ్' నుంచి మోడీ కీలక నిర్ణయాలు

## కాంగ్రెస్‌ది నిజమైన విజయం కాదు

- డబ్బు, మద్యం పంచి కాంగ్రెస్ గెలిచింది
- బీఆర్ఎస్ నాయకులు వీరోచితంగా పోరాడారు
- 730కి పైగా వార్డుల్లో విజయం సాధించాం
- 15 మున్సిపాలిటీల్లో గెలుపు..
- మరికొన్ని చోట్ల అతిపెద్ద పార్టీ
- ఫలితాలపై బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందన



**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించినది నిజమైన విజయం కాదని, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని, డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచి గెలిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే. తారక రామారావు ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతికూల పరిస్థితుల్లోనూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడి పార్టీ బలాన్ని చాటారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 2,581 వార్డులకు గాను బీఆర్ఎస్ పార్టీ 730కి పైగా వార్డుల్లో విజయం సాధించిందని కేటీఆర్ తెలిపారు. ఈ ఎన్నికల్లో కూడా పార్టీ 30 శాతానికి పైగా సీట్లు గెలుచుకుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 40 శాతానికి పైగా ఓటు బ్యాంకును నిలబెట్టుకుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల మనసు గెలుచుకోవడంలో విఫలమైందని విమర్శించారు.

**అధికార దుర్వినియోగం జరిగింది..!**

అధికార దుర్వినియోగం, ప్రలోభాలతో కాంగ్రెస్ పార్టీ విజయాలు సాధించిందని మిగతా2లో...

# కాంగ్రెస్ హవా

(మొదటి పేజీ తరువాయి)

ఆసక్తికరంగా మారాయి. మరోవైపు.. కరీంనగర్ కార్పొరేషన్‌లో మొత్తం 66 డివిజన్లు ఉండగా బీజేపీ 30, కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9, ఇండిపెండెంట్లు 8, ఎంఐఎం 3, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 2 స్థానాల్లో గెలిచాయి.



**కొత్తగూడెంలో సీపీఐ ఘన విజయం**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో సంచలనం చోటు చేసుకుంది. ఎవరూ ఊహించని విధంగా కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ పార్టీ ఘన విజయం సాధించింది. కొత్తగూడెం కార్పొరేషన్‌లోని అత్యధిక వార్డుల్లో విజయం సాధించిన ఎర్రదళం.. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు రెడీ అయింది. అయితే మెజార్టీకి అవసరమైన స్థానాలు రాకపోవడంతో.. సీపీఐకి ఇతర పార్టీల మద్దతు అవసరం కానుంది. సీపీఐ ఏకైక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఇలాఖాలో ఆ పార్టీ మేయర్ పీఠాన్ని దక్కించుకోనుండటంతో.. ఆ పార్టీ వర్గాల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది. మొత్తం 60 వార్డులకు గానూ 25 వార్డుల్లో సీపీఐ విజయం సాధించింది. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఐటీడీపీ కూటమిగా పోటీ చేయగా.. సీపీఐ 22 వార్డులను గెలుచుకుంది. ఇక అధికార కాంగ్రెస్ పార్టీకి 22, బీఆర్ఎస్ పార్టీకి 8, సీపీఎం 1, బీజేపీ 1, స్వతంత్రులు 6 స్థానాల్లో జయకేతనం ఎగురవేశారు. కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు మేజిక్ ఫిగర్ 31 కాగా.. సీపీఐ పార్టీకి మరో 6 కార్పొరేటర్ల మద్దతు అవసరం కానుంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు సీపీఐ పార్టీకి బీఆర్ఎస్ భారీ ఆఫర్ ఇచ్చింది. సీపీఐ ఓకే అంటే ఆపార్టీకి మద్దతు తెలుపుతామని కేటీఆర్ ప్రకటించడంతో రాజకీయం ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం సీపీఐకి 25 స్థానాలు, బీఆర్ఎస్‌కు 9 స్థానాలు ఉండటంతో ఈ రెండు పార్టీలు కలిస్తే.. సులువుగా మేయర్ కుర్చీని దక్కించుకోవచ్చని భావిస్తున్నారు. అయితే దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

**చాలా మున్సిపాలిటీల్లో హంగ్**

మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రాలేదు. దేవరకద్రలో 12 వార్డులు ఉండగా కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 4, బీజేపీ 1, ఇతరులు 1 గెలుచుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కెసముద్రం మున్సిపాలిటీలో ఏ పార్టీ ఆధిక్యం కనబర్చలేదు. 16 వార్డుల్లో కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8 గెలుచుకున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహీర్ మున్సిపాలిటీలో మొత్తం 16 వార్డులకు గాను కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 5 చోట్ల విజయం సాధించాయి. బీజేపీ, ఎంఐఎం, స్వతంత్ర అభ్యర్థి ఒక్కో చోట గెలిచారు.

**జోరందుకున్న క్యాంప్ రాజకీయం**

నగర, పురపాలక సంస్థల ఎన్నికల ఫలితాల వెలువడుతున్న వేళ ప్రధాన పార్టీలు క్యాంపు రాజకీయాలకు తెరతీశాయి. అభ్యర్థులను క్యాంపులకు తరలించేందుకు ఆయా పార్టీల నాయకులు పోటీపడుతున్నారు. కార్పొరేషన్లు, పురపాలికల్లో పలుచోట్ల మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో మేయర్ , ఛైర్మన్ పీఠాలే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. మరోవైపు ప్రత్యర్థులకు అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే ఆయా పార్టీలు తమ అభ్యర్థులను క్యాంపులకు తరలిస్తున్నారు. తమ అభ్యర్థులు ప్రలోభాలకు లొంగకుండా తమ ఆధీనంలో ఉండే విధంగా ఆయా పార్టీలు జాగ్రత్త పడుతున్నాయి. ఈ క్రమంలోనే సంగారెడ్డి, నిజామాబాద్, సూర్యాపేట, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో క్యాంపు రాజకీయాలు ఊపందుకున్నాయి.

## నల్గొండ జిల్లాలో హస్తం హవా

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మరోసారి కాంగ్రెస్ పార్టీ తన పట్టును నిరూపించుకుంది. 'నల్లగొండ అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే నల్లగొండ' అనే నానుడిని నిజం చేస్తూ, స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయాన్ని నమోదు చేసింది. కార్పొరేషన్ పీఠాన్ని దక్కించుకోవడమే కాకుండా, జిల్లావ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుని సత్తా చాటారు. ఈ భారీ విజయంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఎన్నికల ఫలితాల అనంతరం నల్లగొండ క్లాక్‌టవర్ సెంటర్‌లో మీడియాతో మాట్లాడిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. ఈ విజయం ప్రజల నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పరంపర కొనసాగుతోందని, అందులో భాగంగానే నల్లగొండలో ఈ చారిత్రాత్మక విజయం సాధ్యమైందని ఆయన వ్యాఖ్యానించారు.

**హైదరాబాదుకు దీటుగా అభివృద్ధి**

నల్లగొండను కేవలం జిల్లా కేంద్రంగానే కాకుండా, హైదరాబాదుకు దీటుగా అభివృద్ధి చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నామని, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక పూర్తయిన వెంటనే కార్పొరేషన్ పరిధిలో భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. ఎన్నికలలో గెలుపోటములు సహజమని పేర్కొంటూ, ఓడిపోయిన అభ్యర్థులు అధైర్య పడకుండా డివిజన్ సమస్యలపై తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వారానికి రెండు రోజులు నల్లగొండలోనే ఉండి పేద ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుంటానని వెల్లడించారు. అంతేకాకుండా, ఇకపై ప్రతి డివిజన్‌లో ప్రజా దర్బారు నిర్వహించి, నేరుగా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

**బీఆర్ఎస్ ఆత్మవిమర్శ చేసుకోవాలి..**

నల్లగొండ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి, భారీ మెజారిటీతో గెలిపించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ఈ ఓటమిని అంగీకరించి, ఎందుకు ఓడిపోయామో ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసి, రాజకీయ క్రీడలకు పాల్పడినందుకే ప్రజలు వారికి బుద్ధి చెప్పారని ఆయన స్పష్టం చేశారు. ఇకముందు రాజకీయాలకు అతీతంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని ఆయన మాట ఇచ్చారు.

## కాంగ్రెస్‌ది నిజమైన విజయం కాదు

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ ఆరోపించారు. వర్ధన్నపేట, వికారాబాద్ వంటి ప్రాంతాల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్లను ప్రలోభపెట్టి తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. చౌటుప్పల్ వంటి ప్రాంతాల్లో అధికార బలం ఉపయోగించి విజయం సాధించారని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి బీఆర్ఎస్‌ను బలహీనపర్చే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపిస్తూ, ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్యలను ఖండించారు. అయినప్పటికీ ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై విశ్వాసం ఉంచారని తెలిపారు.

**బీఆర్ఎస్ బలం తగ్గలేదు**

రాష్ట్రవ్యాప్తంగా 15 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పార్టీ స్పష్టమైన విజయాన్ని సాధించిందని, మరో 15 చోట్ల అతిపెద్ద పార్టీగా అవతరించబోతోందని కేటీఆర్ వెల్లడించారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో కూడా పార్టీకి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ పార్టీ శ్రేణులు సైనికుల్లా పోరాడి విజయాలు సాధించారని ప్రశంసించారు. సింగరేణి ప్రాంతంలో బీజేపీని ఎదుర్కొనేందుకు సీపీఐతో కలిసి పోరాటం చేశామని తెలిపారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టినా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ మాత్రమే ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతుందని, ప్రజల సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. రాబోయే హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా ఇదే ఉత్సాహంతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీకి మద్దతుగా నిలిచిన నాయకులు, కార్యకర్తలు, ఓటర్లకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు.

## కరీంనగర్ కోటపై కాషాయ జెండా



**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కరీంనగర్ కార్పొరేషన్ వేదికగా బీజేపీ చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. రాష్ట్రంలోనే తొలిసారిగా ఒక కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగురవేసి బీజేపీ రికార్డు సృష్టించింది. ఈ విజయంతో కరీంనగర్ నగరం కాషాయమయమైంది. ఫలితాల అనంతరం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడారు. ఈ విజయం అవినీతి రహిత పాలనకు, నరేంద్ర మోదీపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా.. ఓటుకు రూ.7 వేలు పంచినా ప్రజలు ధర్మం వైపే నిలబడ్డారని బండి సంజయ్ స్పష్టం చేశారు.

**హైదరాబాద్‌పై కాషాయ జెండా ఎగురవేస్తాం..**

కరీంనగర్ తీర్పు స్ఫూర్తితో రాబోయే రోజుల్లో హైదరాబాద్‌పై కూడా కాషాయ జెండా ఎగురవేస్తామని బండి సంజయ్ ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఒవైసీ బ్రదర్స్ కళ్లలో ఆనందం చూడటానికే రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేసి, ఒక ముక్కను మజ్లిస్‌కు రాసిచ్చారని విమర్శించారు. ఈ విభజనే రేవంత్ రెడ్డి పాలిట రాజకీయ మరణశాసనం కాబోతోందని, హైదరాబాద్‌తో పాటు సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లను కూడా బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌తో సంసారం చేస్తూ బీఆర్ఎస్‌కు కన్ను కొడుతున్న ఎంఐఎంకు ప్రజలు చెంపచెళ్లుమనిపించే తీర్పు ఇచ్చారని, ఆ పార్టీ కార్యాలయం ఉన్న డివిజన్‌లోనే బీజేపీ జెండా పాతామని గుర్తు చేశారు.

**రూ.1,500 కోట్లతో అభివృద్ధి..**

కరీంనగర్ అభివృద్ధి విషయంలో విపక్షాలు చేసిన విమర్శలను బండి సంజయ్ తిప్పికొట్టారు. మోదీ ప్రభుత్వం ఇప్పటికే నగరాభివృద్ధి కోసం రూ.1,500 కోట్లు కేటాయించిందని, కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్క నయాపైసా కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. తాను సామాన్య కార్యకర్తను.. ఎమ్మెల్యేగా ఓడినా, కార్పొరేటర్‌గా, ఎంపీగా తనను గెలిపించి ఈ స్థాయికి తెచ్చిన కరీంనగర్ ప్రజలకు శిరస్సు వంచి వందనం చేస్తున్నానని అన్నారు. ఐదేళ్లలో కరీంనగర్ అభివృద్ధిని చేతల్లో చూపిస్తామని స్పష్టం చేశారు. అవినీతికి తావులేకుండా కార్పొరేషన్ ప్రక్షాళన చేస్తానని, పాలనను నేరుగా ప్రజల వద్దకే తీసుకువెళ్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు. గెలిచిన 33 మంది బీజేపీ అభ్యర్థులతో పాటు, మద్దతు తెలుపుతున్న స్వతంత్రులు, ఇతర పార్టీల నుంచి వచ్చే వారిని కలుపుకుని నగరాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఈ అద్భుత విజయాన్ని తాను నమ్ముకున్న మహాశక్తి అమ్మవారికి అంకితం ఇస్తున్నట్లు బండి సంజయ్ వెల్లడించారు.

## పూర్తి కాని ఎక్స్‌ప్రెస్‌వేలపై టోల్ లేదు

- పూర్తి అయిన భాగానికే టోల్ వసూలు
- ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి కొత్త నిబంధనలు
- కేంద్రం ప్రభుత్వం కీలక నిర్ణయం
- ప్రయాణికులకు ఉపశమనం – రవాణా ఖర్చులు తగ్గే అవకాశం
- ట్రాఫిక్ తగ్గింపు, కాలుష్య నియంత్రణకు దోహదం

**నేషనల్ డెస్క్ :** నేషనల్ ఎక్స్‌ప్రెస్‌వేలపై టోల్ వసూళ్ల విధానంలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇకపై పూర్తిగా నిర్మాణం పూర్తి కాని ఎక్స్‌ప్రెస్‌వేలపై ప్రయాణించే వాహనదారుల నుంచి మొత్తం దూరానికి టోల్ వసూలు చేయకుండా, పూర్తిగా అందుబాటులో ఉన్న భాగానికి మాత్రమే టోల్ వసూలు చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ 'నేషనల్ హైవేస్ ఫీ (డిటర్మినేషన్ ఆఫ్ రేట్స్ అండ్ కలెక్షన్) రూల్స్, 2008'లో సవరణలు చేసింది. ఇప్పటివరకు ఎక్స్‌ప్రెస్‌వే మొత్తం నిర్మాణం పూర్తికాకపోయినా, ప్రయాణికుల నుంచి పూర్తి దూరానికి సంబంధించిన టోల్ వసూలు చేసేవారు. దీనివల్ల ప్రయాణికులు వాడని భాగానికి కూడా టోల్ చెల్లించాల్సిన పరిస్థితి ఉండేది. ఇకపై ఎక్స్‌ప్రెస్‌వే పూర్తిగా అందుబాటులో లేకపోతే, అందుబాటులో ఉన్న భాగానికి మాత్రమే టోల్ వసూలు చేస్తారు. అంతేకాకుండా, ఆ భాగానికి సాధారణ నేషనల్ హైవేలకు వర్తించే రేట్ల ప్రకారం టోల్ నిర్ణయిస్తారు.

**టోల్ రేట్లలో మార్పు – ప్రయాణికులకు లాభం**

ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్‌వేలపై టోల్ రేట్లు సాధారణ నేషనల్ హైవేల కంటే సుమారు 25 శాతం ఎక్కువగా ఉంటాయి. ఎక్స్‌ప్రెస్‌వేలు వేగవంతమైన, నిరంతరాయ ప్రయాణ సౌకర్యం కల్పించడమే దీనికి కారణం. అయితే కొత్త నిబంధనల ప్రకారం, పూర్తిగా ప్రారంభం కాని ఎక్స్‌ప్రెస్‌వేలపై ఈ అధిక రేట్లు వర్తించవు. పూర్తయిన భాగానికి మాత్రమే, అది కూడా తక్కువ రేట్లతో టోల్ వసూలు చేస్తారు. ఈ నిర్ణయం వల్ల వ్యక్తిగత వాహనదారులు, ట్రక్, బస్సు యజమానులకు రవాణా ఖర్చులు తగ్గే అవకాశం ఉంది. 'నేషనల్ హైవేస్ ఫీ (డిటర్మినేషన్ ఆఫ్ రేట్స్ అండ్ కలెక్షన్) (అమెండ్‌మెంట్) రూల్స్, 2026' పేరిట ఈ కొత్త నిబంధనలు ఫిబ్రవరి 15, 2026 నుంచి అమల్లోకి రానున్నాయి. ఎక్స్‌ప్రెస్‌వే పూర్తిగా ప్రారంభమయ్యే వరకు లేదా గరిష్టంగా ఒక సంవత్సరం పాటు ఈ సవరణలు అమల్లో ఉంటాయి. ఈ మార్పు వల్ల ఎక్స్‌ప్రెస్‌వేల వినియోగం పెరగడంతో పాటు, పాత నేషనల్ హైవేలపై ట్రాఫిక్ తగ్గి, కాలుష్యం తగ్గే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

## ప్రభుత్వంపై ప్రజలకు అచంచల విశ్వాసం

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన భారీ విజయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, ఏడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించినందుకు రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఫలితాలు ప్రభుత్వంపై ప్రజలకున్న అచంచలమైన విశ్వాసాన్ని చాటిచెప్పాయని ఆయన పేర్కొన్నారు. ఈ అఖండ విజయాన్ని పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలకు సీఎం అంకితం చేశారు. ''భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితం. కార్యకర్తల శ్రమ, పార్టీ పట్ల వారికున్న అనంతమైన అభిమానమే నేడు కాంగ్రెస్ ప్రభంజనానికి కారణం." అని రేవంత్ రెడ్డి కొనియాడారు.

**అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజా ఆమోదం**

రాష్ట్రంలో గత రెండేళ్లుగా సాగుతున్న 'ప్రజా పాలన'కు ఈ తీర్పు ఒక సాక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణకు ప్రజలు ఈ ఓటు ద్వారా తమ సంపూర్ణ ఆమోదాన్ని తెలిపారని వివరించారు. ఈ తీర్పు ప్రభుత్వ బాధ్యతను మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు. ఈ విజయోత్సాహంతో ఆగిపోకుండా, భవిష్యత్తులో ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అవినీతి రహిత పాలన అందిస్తామన్నారు. నగరాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తామని చెప్పారు. పేదల సంక్షేమమే పరమావధిగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని, ఈ మద్దతును స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలుపుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.



## దౌర్జన్యంతోనే కాంగ్రెస్ గెలుపు

- నైతిక విజయం బీజేపీదే
- ఈ ఎన్నికల్లో మా బలం మరింత పెరిగింది
- బీఆర్ఎస్ ఓట్ల శాతం తగ్గింది
- మజ్లిస్ మద్దతుతోనే చాలాచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ విజయం
- ఆ మూడు పార్టీల మధ్య ఫెవికాల్ బంధం
- అధికార పార్టీకి మున్సిపల్ ఫలితాలు హెచ్చరిక
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు



**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పందించారు. బీజేపీని ఓడించేందుకు ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయంటూ ఆరోపించారు. 'మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓట్ల శాతం పెరిగింది. గతం కంటే వార్డుల్లో సత్తాచాటాం. అధికార దుర్వినియోగం, పోలీసుల దౌర్జన్యంతో కాంగ్రెస్ గెలిచింది. నారాయణపేట, ఆదిలాబాద్, కొత్తగూడెం, వైరాలో తొలిసారి విజయం సాధించాం. చాలా వార్డుల్లో 2 నుంచి 25 ఓట్ల తేడాతో ఓడిపోయాం. ఈ ఎన్నికల్లో బీజేపీ బలం పెరిగింది.. బీఆర్ఎస్ ఓట్ల శాతం తగ్గింది. 20 శాతం ఓట్లు బీజేపీకి పెరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ నైతికంగా విజయం సాధించింది. ఈ ఫలితాలు అధికార పార్టీకి హెచ్చరిక. క్షేత్రస్థాయిలో బీజేపీ బలం పుంజుకుంది' అని అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు.

**నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లను కైవసం**

రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలో జరిగిన ఎన్నికల్లో ఇప్పటి వరకు అధికారికంగా బీజేపీ 250కుపైగా వార్డుల్లో విజయం సాధించింది. దాదాపు 6 మున్సిపాలిటీల్లో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది. మొట్టమొదటిసారిగా నిజామాబాద్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లను కైవసం చేసుకునే దిశగా ముందుకెళ్తోంది. మున్సిపల్ కార్పొరేషన్లలో దాదాపు 70 డివిజన్ల వరకు గెలిచే పరిస్థితి కనిపిస్తోంది. మంచిర్యాల, రామగుండం, నల్లగొండ తదితర ప్రాంతాల్లో గతంలో కంటే మెరుగుపడింది. మొత్తం కలిపి కార్పొరేషన్లు, వార్డు మెంబర్లు కలిపి 320 నుంచి 350 స్థానాల్లో బిజెపి విజయం సాధించే దిశగా ఉంది. 5 మున్సిపాలిటీలను బీజేపీ కైవసం చేసుకుంటున్నాం. వేములవాడ, రాయికల్, నారాయణపేట్, ఆదిలాబాద్, మెట్‌పల్లి.. ప్రాంతాల్లో చైర్మన్ పదవులను కూడా బీజేపీ గెలుచుకుంటోంది. గతంలో కేవలం 2 మున్సిపాలిటీల్లో మాత్రమే విజయం సాధించగా, దాదాపు 241 వార్డు మెంబర్లు గెలవడం జరిగింది. ఈసారి ఆ సంఖ్య గణనీయంగా పెరిగింది.

**గతంలో ప్రాతినిధ్యం లేని జిల్లాల్లో ..**

గతంలో ప్రాతినిధ్యం లేని జిల్లాల్లో కూడా బీజేపీ ఖాతా తెరిచింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఒక వార్డు, కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఒక డివిజన్‌లో విజయం సాధించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధారణంగా ఫలితాలు అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. అయినప్పటికీ కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ రాలేదు. చాలాచోట్ల హంగ్ పరిస్థితి ఉంది. దీంతో కాంగ్రెస్ చెప్పుకునేంత గొప్ప విజయమేమీ కాదు. సాధించిన విజయాలు కూడా అధికార దుర్వినియోగం, పోలీసుల దౌర్జన్యాలతోనే. భారతీయ జనతా పార్టీ ఎదుగుతున్న పార్టీ. బీఆర్ఎస్ దిగజారుతున్న పార్టీ. బీజేపీ ఓటు షేర్ 13శాతం నుంచి 20 శాతానికి పెరిగినట్లు కనిపిస్తోంది. ఆదిలాబాద్, ఖానాపూర్, బైంసా ప్రాంతాల్లో చైర్మన్ స్థానాలను గెలుచుకుంటాం. మజ్లిస్ మద్దతుతోనే చాలాచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలిచాయి. అర్బన్ నక్సలైట్లు, కమ్యూనిస్టులు, ఎంఐఎం కలిసి భారతీయ జనతా పార్టీని ఓడించే ప్రయత్నం చేశారు. భారతీయ జనతా పార్టీ గెలుపును అడ్డుకునే లక్ష్యంగా రెండోస్థానంలో కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ ఏది ఉంటే ఆ పార్టీకి ఓటు వేయాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్వయంగా ముస్లిం ఓటర్లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్-బీఆర్ఎస్-ఎంఐఎం మధ్య "ఫెవికాల్ బంధం" ఉంది. మజ్లిస్ మద్దతు లేకుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలవలేవు. మేం చాలాచోట్ల స్వల్ప తేడాతో ఓడాం. అందుకు కారణం మజ్లిస్ పార్టీయే... అని అన్నారు.

**మజ్లిస్‌కు ఒక మేయర్ సీటు ..**

రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల నేపథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వం జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేసి మజ్లిస్‌కు ఒక మేయర్ సీటు కట్టబెట్టే ప్రయత్నం చేసింది. ఈ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో హంగ్ వచ్చిన చోట బిజెపి ఎవరికీ సపోర్ట్ చేయదు. ఎక్కడా ఇతర పార్టీలకు మద్దతు ఇవ్వం. తెలంగాణలో గత స్థానిక స్థానిక ఎన్నికల్లో కూడా బిజెపి మంచి ఫలితాలు సాధించింది. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో కూడా బిజెపి ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు గానీ.. బిజెపి ప్రాబల్యం పెరిగిన విషయం స్పష్టంగా కనపిస్తోంది. భారతీయ జనతా పార్టీని ఆదరించిన తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలని రాంచందర్‌రావు అన్నారు.

## బీరంగూడలో మహాశివరాత్రికి

# సర్వం సిద్ధం

### పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### అధికారులతో కలిసి ఏర్పాట్ల పరిశీలన



**అమీన్ పూర్,దీక్ష ప్రభ:** రాష్ట్రంలోనే ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తరత్తకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు సిద్ధం చేశామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజులపాటు నిర్వహించనున్న ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ మరోమారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివరాత్రి సందర్భంగా స్థానిక భక్తులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు నాలుగు లక్షల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉందని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఐదు రోజులపాటు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసేందుకు ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా క్యూలైన్లు సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్వామి దర్శనానికి వచ్చే భక్తులందరూ. అధికారి యంత్రాంగానికి సంపూర్ణ సహకార అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, తహసిల్దార్ వెంకటేష్, అమీన్ పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సీఐ నరేష్, ఆలయ ఈవో శశిధర్, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో ఎక్సైజ్ పోలీసులు మెరుపు దాడులు కొనసాగింపు

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నంద్యాల జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం శ్రీశైలం దేవస్థానం వెనక ఉండే కొత్తపేట అనే ప్రాంతంలో లలిత అనే మహిళ వద్ద మద్యం బాటిల్లు (70) బాటిలను సీజ్ చేసి ఆమెను అరెస్ట్ చేయడం జరిగింది. అలాగే మేకల బండ ప్రాంతంలో నల్లబోతుల మల్లమ్మ, నల్లబోతుల వెంకటయ్య, పోతుల సాయి అనే వ్యక్తులు వద్ద వారి వారి ఇళ్లల్లో దాచిపెట్టిన (30) లీటర్ల నాటుసారా గుర్తించి సీజ్ చేసి, వారిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది.ఈ దాడులు అసిస్టెంట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడు ఆధ్వర్యంలో ఆత్మకూరు సీఐ మోహన్ రెడ్డి,ఆళ్లగడ్డ సిఐ విజయకుమార్, నంద్యాల స్క్వాడ్ సిఐ లక్ష్మణ్ దాసు, నందికొట్కూరు సిఐ రామాంజనేయులు,డోన్ సిఐ వరలక్ష్మి, కోయిలకుంట సందీప్ యాదవ్, ఎస్ఐ శ్రీనివాసులు మరియు వారి వారి సిబ్బంది పాల్గొన్నారు.






# భక్తుల భద్రత కు ప్రత్యేక బందోబస్తు

- శివరాత్రి బందోబస్తుకు వచ్చిన అధికారులతో సమావేశం ఏర్పాటు
- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా చర్యలు
- జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్

**శ్రీశైలం,దీక్ష ప్రభ:** నంద్యాల జిల్లాలోని మహా పుణ్య క్షేత్రం మరియు పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం నందు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుచున్న నేపథ్యంలో ప్రజల (భక్తుల)భద్రత, రక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక బందోబస్తు కొరకు సుమారు 1782 మంది అధికారులు సిబ్బందిచే ప్రతిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి బందోబస్తుకు వచ్చిన అడిషనల్ ఎస్పీ మరియు డిఎస్పీలతో నేడు శ్రీశైలం పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి దిశ నిర్దేశం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ బందోబస్తును 10 సెక్టార్లుగా విభజించడం జరిగిందని ప్రతి సెక్టార్ గురించిన వివరాలను మ్యాప్ లో చూపిస్తూ చేయవలసిన విధులపై సవివరంగా తెలియజేయడం జరిగింది

**అధికారులుసిబ్బంది వివరాలు**

కర్నూలు,అనంతపురం, అన్నమయ్య, కడప జిల్లాల నుండి సుమారు 1614 మంది సివిల్ పోలీస్ అధికారులు సిబ్బంది. ఏఎస్పీలు 11, డీఎస్పీలు లు 24, సిఐలు 78, ఎస్సైలు 132, ఏఎస్ఐ హెచ్సీలు 303, పీసీ లు 568, డబ్ల్యూ పీసీ లు 88, హెచ్ జి లు 386, డబ్ల్యూ హెచ్ జి లు 30లను కలుపుకొని 1614 మందిని నియమించడం జరిగింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ మరియు ఆర్మ్డు రిజర్వు సిబ్బంది (ఎ ఆర్) 34 మంది సిబ్బందితోపాటు 3 ఆర్ ఎస్ ఐ లు ఉన్నారు. స్పెషల్ పార్టీలు 03 అనగా సిబ్బంది 24 మంది సిబ్బందితో పాటు ఆర్ఎస్ఐ లు 03 మంది నియమించడం జరిగింది.బ్రహ్మోత్సవాల ప్రారంభం నుండి ముగింపు వరకు నిరంతరం కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షణ జరుగుతుంది కావున పోలీస్ సిబ్బంది మరియు అధికారులు భక్తులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారికి మార్గ నిర్దేశం చేయాలి. లడ్డు కౌంటర్ల వద్ద క్యూలైన్లో భక్తులు స్వామివారి ప్రసాదం స్వీకరించేలా నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. వాహనాల రద్దీ పెరుగుతూ ఉండడం వలన ట్రాఫిక్ అధికారులు వారి సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తూ వాహనాలను రోడ్డుకు ఇరువైపులా ఉంచకుండా పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే నిలుపుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.



## శ్రీశైలంలో పాగాలంకరణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**శ్రీశైలం,దీక్ష ప్రభ:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో శివరాత్రి రోజు నిర్వహించబడనున్న పాగాలంకరణ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మరియు జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు.పాగా అలంకరణ దర్శనం కోసం ఏర్పాటు చేసిన క్యూ లైన్లను, భక్తుల రాకపోకల మార్గాలను, భద్రతా చర్యలను కలెక్టర్ మరియు ఎస్పీ సమగ్రంగా తనిఖీ చేశారు. దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సక్రమమైన మార్గదర్శకాలు, తాగునీటి సౌకర్యం, వైద్య సహాయం వంటి మౌలిక సదుపాయాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రత్యేకంగా పాగాలంకరణ సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు, భద్రతా బందోబస్తు తదితర అంశాలపై పోలీసు శాఖతో సమన్వయం కొనసాగించాలని సూచించారు. భక్తుల ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని అదనపు సిబ్బందిని నియమించి, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.అదేవిధంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. భక్తులు సంయమనం పాటిస్తూ అధికారుల సూచనలు అనుసరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, రెవెన్యూ, పోలీసు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.









# రెండు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కు అత్యధిక స్థానాలు

- ఇస్నాపూర్,ఇంద్రేశం లలో అతి పెద్ద పార్టీగా బీఆర్ఎస్
- కీలకం కానున్న బీజేపీ,స్వతంత్రుల మద్దతు
- గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన 7 వార్డు

**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** పటాన్ చెరు మండలం ఇస్నాపూర్, ఇంద్రేశం రెండు మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు అత్యధికంగా గెలుపొందారు. శుక్రవారం వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ పార్టీ తన సత్తా చాటింది. ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీలలో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాకపోవడంతో స్వతంత్రులతో పాటు బీజేపీ మద్దతు కీలకంగా మారింది. అలాగే ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎక్స్ అఫీషియో ఓట్లు కూడా కీలకంగా మారనున్నాయి. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో మొత్తం 18 వార్డులకు గాను బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 6, బీజేపీ 2, స్వతంత్రులు ఒక స్థానం కైవసం చేసుకున్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో మొత్తం 26 వార్డులకు గాను బీఆర్ఎస్ పార్టీ 12, కాంగ్రెస్ 10, స్వతంత్రులు నాలుగు స్థానాలు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా రెండు మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ ఎక్కువ కౌన్సిలర్లు గెలుపొందడంతో బీఆర్ఎస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. వీరి గెలుపుకు పటాన్ చెరు నియోజకవర్గస్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకుల కృషి ఎంతగానో ఉంది. గెలుపొందిన కౌన్సిలర్లను ఆయా పార్టీల వారు వెంటనే క్యాంపులకు తరలించారు. ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల సందర్భంగా మాదాపూర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇస్లాపూర్ మున్సిపాలిటీ వద్ద విజయం సాధించిన కౌన్సిలర్లు బయటకు వచ్చిన తర్వాత వారిని ఇరు పార్టీల వారు క్యాంపుకు తరలించే క్రమంలో కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. అక్కడ వారిని పోలీసులు చదరగొట్టారు. రెండు మున్సిపాలిటీలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సైబరాబాద్ పోలీసులు పలు జాగ్రత్తలు తీసుకున్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**మున్సిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి**





**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులను కొనసాగుతున్న పనులను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి పరిశీలించారు.డ్రై డే ఫ్రైడే సందర్భంగా ఇళ్ల చుట్టూ, ఖాళీ స్థలాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి,దోమల ఉత్పత్తిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.తాగునీరు కలుషితం కాకుండా చూడటం,క్లోరినేషన్ చేయడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నిరోధించాలి అని అన్నారు 1వ వార్డులో జై భీమ్ పార్కు తనిఖీ చేశారు. అదేవిధంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉన్నారు. అదేవిధంగా ఆయా కాలనీలలో రోడ్లు, డ్రెయినేజీలను పరిశీలించారు.ఓపెన్ ప్లేస్ లో ఉన్న చెత్తచెదారాలను వెంటనే తొలగించాలని సంబంధిత శానిటేషన్ అధికారులకు తెలిపారు పబ్లిక్ ట్యాంకులకు నీటి కుళాయిలు కొత్తవి అమర్చాలని సూచించారు శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వార్డులో ఉన్న ప్రతి వీధిలో చెత్తాచెదారాలు తీయించి, బ్లీచింగ్ జల్లించడం చేశారు. దోమలు నివారణకు మరియు అంటు రోగాలు ప్రబలకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టామని కమిషనర్ తెలిపారు. ప్రతిరోజు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రెండు సచివాలయాలు చొప్పున ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పారిశుధ్య పనులలో భాగస్వాములు కావాలి అని తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్లాట్ల ప్రక్రియలో ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నందికొట్కూర్ మున్సిపల్ పరిధిలో ఇప్పటివరకు ఎల్ఆర్ఎస్ కింద అప్లికేషన్ చేసుకున్న వారి వివరాలు తనిఖీ చేశారు. మున్సిపల్ కమిషనర్ వెంట కౌన్సిలర్ చిన్న రాజు సి ఎస్ ఐ పాలెం టిడిపి వార్డు ఇన్చార్జి అయ్యరాజు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్ చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ హవా

- గడ్డపోతారం, గుమ్మడిదల, ఇంద్రేశంలో బీఆర్ఎస్ ఘన విజయం
- జిన్నారంలో హంగ్, ఇస్నాపూర్ లో అతి పెద్ద పార్టీగా బీఆర్ఎస్
- కీలకం కానున్న స్వతంత్రుల మద్దతు

**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** పటాన్ చెరు నియోజకవర్గంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తన సత్తా చాటింది. గడ్డపోతారం, గుమ్మడిదల, ఇంద్రేశం మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని అధికారం చేపట్టబోతోంది. జిన్నారం, ఇస్నాపూర్ మున్సిపాలిటీలలో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాకపోవడంతో స్వతంత్రులతో పాటు బిజెపి మద్దతు కీలకంగా మారింది. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో మొత్తం 22 వార్డులకు గాను బీఆర్ఎస్ 15, కాంగ్రెస్ 4, బీజేపీ 2, స్వతంత్రులు ఒక స్థానం కైవసం చేసుకున్నారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో మొత్తం 18 వార్డులకు గాను బీఆర్ఎస్ 14, కాంగ్రెస్ మూడు, స్వతంత్రులు ఒక స్థానం గెలుచుకున్నారు. జిన్నారం మున్సిపల్ పరిధిలో మొత్తం 20 వార్డులకు గాను బీఆర్ఎస్ 8, కాంగ్రెస్ 6, బీజేపీ నాలుగు, స్వతంత్రులు రెండు స్థానాలు కైవసం చేసుకున్నారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో మొత్తం 18 వార్డులకు గాను బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 6, బీజేపీ 2, స్వతంత్రులు ఒక స్థానం కైవసం చేసుకున్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో మొత్తం 26 వార్డులకు గాను బీఆర్ఎస్ పార్టీ 12, కాంగ్రెస్ 10, స్వతంత్రులు నాలుగు స్థానాలు కైవసం చేసుకున్నారు. మొత్తంగా చూస్తే పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయంలో కీలకపాత్ర పోషించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన అనంతరం కాంగ్రెస్లో చేరిన తన అనుచర వర్గాన్ని మొత్తాన్ని బీఆర్ఎస్ లోకి పంపడంతో పాటు నేరుగా బీఆర్ఎస్ అభ్యర్థులకు ప్రచారం చేయడం ఆ పార్టీకి బాగా కలిసి వచ్చింది అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోని సమన్వయ లోపం ఫలితాలపై తీవ్రంగా ప్రభావం చూపింది. కేంద్రంలోని అధికార బీజేపీ పార్టీ సైతం ఎట్టకేలకు 8 కౌన్సిలర్లు గెలుచుకొని తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేసింది. జిన్నారం మున్సిపాలిటీలో ఆ పార్టీ మద్దతు కీలకంగా మారింది.

## ముందే చెప్పాం.. సాధించి చూపించాం

- తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఇది మా కానుక
- పన్నెండేళ్ల అభివృద్ధిని ప్రజలు స్వాగతించారు
- ప్రజల అభిమానానికి ఋణపడి ఉంట
- కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు, వారికి నా పాదాభివందనం
- బీఆర్ఎస్ కు ఓటేసిన ప్రజలకే ఈ విజయం అంకితం
- ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతాం
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** గత 12 సంవత్సరాలుగా పటాన్ చెరు నియోజకవర్గంలో పరిధిలోని ప్రతి గ్రామం వార్డు డివిజన్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లామని, ఇందుకు అనుగుణంగానే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలైన గడ్డపోతారం, గుమ్మడిదల, జిన్నారం, ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అమూల్యమైన ఓటేసి గెలిపించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పటాన్ చెరు నియోజకవర్గం ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో తమ తీర్పుతో గట్టి గుణపాఠం చెప్పారని తెలిపారు. గత పదేండ్లలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకత్వంలో మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామని, నేటి ఫలితాలతో ప్రజలు బీఆర్ఎస్ అభివృద్ధి కార్యక్రమాలను స్వాగతించారని రుజువైందన్నారు. పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. గత రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదని, తాను స్వకష్టంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని వివరించారు. తమను నమ్మి ఓటేసి ఘనవిజయాన్ని కట్టబెట్టిన ఐదు మున్సిపాలిటీల ప్రజానీకానికి, కృషి చేసిన కార్యకర్తలకు ఋణపడి ఉంటామని అన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదు మున్సిపాలిటీల పరిధిలో ప్రజలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.

## నేటి నుండి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు

- ఉత్సవాలకి ఏర్పాట్లు చేసిన ఆలయ యంత్రాంగం
- ఐదు రోజులపాటు ఘనంగా ఉత్సవాలు
- శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్





**అమీన్ పూర్,దీక్ష ప్రభ:** ఎత్తైన కొండలు, ప్రశాంతమైన వాతావరణం, లక్షలాదిమంది భక్తుల శివనామస్మరణతో వందల ఏళ్లుగా ఈ ప్రాంతం ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోంది. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ పట్టణం బీరంగూడగుట్టపై ఆరవ శతాబ్దంలో వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం. ఈ ఆలయం దక్షిణ కాశీ క్షేత్రంగా ఎంతో ప్రసిద్ధిగాంచింది. ఆలయంలో నేడు 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ శివరాత్రి ఉత్సవాల్లో సుమారు ఐదు లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని నిర్వాహకులు అంచనా వేశారు. అందుకు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్,ఆలయ ఈఓ శశిధర్ లు తెలిపారు.బీరంగూడ శివాలయం ప్రత్యేకతలు ఎన్నో ఉన్నాయి. బీరంగూడ దేవాలయానికి చాణక్యులు కాకతీయుల కాలంలో గొప్ప ప్రాముఖ్యం ఉండేదని పురాణాలు చెబుతున్నాయి. ఆలయం వెనక సొరంగ మార్గం ఉంది. దాన్నుంచి కొద్ది దూరం వెళ్ళాక చిన్న గుహ ఉంది. ఇందులో ఓ శివలింగం ఉంది ఆరో శతాబ్దంలో ఇక్కడ భగభోగ అనే ఇద్దరు మహాఋషులు తపస్సు చేసుకునే వారని పురాణ కథల ఆధారంగా తెలుస్తుంది. ఆ మహా ఋషులు తపస్సు అనంతరం సొరంగ మార్గంలో శ్రీశైలానికి చేరుకునే వారిని కథనం ఉంది. ఎత్తైన గుట్టపై దేవాలయం ఉండడంతో ఈ ప్రాంతమంతా ఆహ్లాదంగా ఉంటుంది. ఆలయ ఆవరణలో శనీశ్వరుడు హనుమంతుని పాదాల కింద ఉన్న విగ్రహం ఉంటుంది. గుట్టపై రాతిలో నీటి గుండాలు ఎంతో ఆకర్షణగా ఉంటాయి. ఆలయానికి కుడివైపున కోనేరు ఉండేదని అందులో నీటిని ఈ ప్రాంత వాసులు తాగునీటి కోసం ఉపయోగించే వారిని స్థానికులు చెబుతారు. శివరాత్రి ఉత్సవాలకు భక్తుల కోసం నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు తాగునీరు వైద్య, సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. బారికేడ్లు చలువ పందిళ్లు క్యూ లైన్లు విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేస్తున్నారు. ఆలయానికి చేరుకునే దారులన్నిటికీ మరమ్మత్తులు చేస్తున్నారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కాకుండా పార్కింగ్ స్థలాన్ని సిద్ధం చేశారు. ప్రముఖ కళాకారులతో రెండు రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. హైదరాబాద్, సంగారెడ్డి, పటాన్ చెరు ప్రాంతాల నుంచి భక్తుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో అడ్డుగా ఉన్న ఓ బండరాయిని పూర్తిగా తొలగించి భక్తులు స్వామి వారి కళ్యాణం సత్యనారాయణ వ్రతాలు నిర్వహించుకునేందుకు అనుకూలంగా ఉండేలా మండపం నిర్మాణం చేశారు.

**ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**
**ఆలయ కమిటీ చైర్మన్**
**చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్**
**ఆలయ ఈఓ శశిధర్**

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఐదు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేశాము. శివరాత్రి ఉత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 300 మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేస్తున్నాం. అన్ని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రెండు హెల్త్ క్యాంపులు. ఆలయ పరిధిలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిత్యం పోలీసుల పర్యవేక్షణలో ఉంటాయి. జాతర ఏర్పాట్లు సందర్భంగా ఆలయ పరిధిలో భక్తుల కోసం సుమారు 300 దుకాణాలు వెలుస్తున్నాయి. భక్తులకు క్యూ లైన్ లలో మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నాము.


**పూజా కార్యక్రమాల వివరాలు...**

తేదీ 14 ఫిబ్రవరి శనివారం ఉదయం 6 గంటలకు అఖండ దీపారాధన గణపతి పూజ, గోపూజ ఆలయ ప్రదక్షిణ, ధ్వజారోహణ, నవగ్రహ ఆరాధన మహన్యాస పూర్వక ఏకవారాభిషేకం, అమ్మవారికి సహస్ర కుంకుమార్చన బిల్వర్చన. 15వ తేదీ ఆదివారం తెల్లవారుజామున 2 గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహా మండపంలో ప్రత్యేక అభిషేకాలు ఉదయం 6 గంటల నుంచి భక్తులకు ధర్మ దర్శనం. నవగ్రహ, హనుమత్ పూజ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ కుంకుమార్చన, రాత్రి 11.45 గంటలకు ముత్తంగి గ్రామానికి చెందిన యశోద మల్లయ్య ఆధ్వర్యంలో అగ్నిగుండాల తొక్కడం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో స్వామివారికి ఏకవార రుద్రాభిషేకం జరుగును. తేదీ 16 సోమవారం ఉదయం 8 గంటలకు స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి లలితా సహస్రనామ పారాయణం. 10 గంటల 45 నిమిషాలకు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం సాయంత్రం రథోత్సవం ఉంటాయి. తేదీ 17 మంగళవారం వసంతోత్సవం సాయంత్రం బస్మా అలంకరణ బిల్వార్చన పల్లకి సేవ తేదీ 18 బుధవారం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకము అమ్మవారికి కుంకుమార్చన పూర్ణాహుతి హోమము సాయంత్రం పవళింపు సేవ ఉంటాయి.

## రామలింగేశ్వర శరణం నమః

- రామలింగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు





**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** పటాన్ చెరు పట్టణం ఇక్రిశాట్ సమీపంలోని రామలింగేశ్వర స్వామివారి దేవస్థానంలో నేటి నుండి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ జిల్లాల నుండి నుంచి వచ్చే భక్తులకు స్వామి వారిని దర్శించుకునేందుకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లు, నీటి వసతి, విద్యుత్ దీపాల వసతి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. శనివారం అఖండ దీపారాధన, ధ్వజారోహణం, గణపతి పూజ, అభిషేకం, శివ స్వాముల ఇరములు, అన్న ప్రసాద వితరణ ఆదివారం మహాశివరాత్రి రోజున ఉదయం 3 గంటల నుండి తొలి పూజలు ప్రారంభం కానున్నాయి. ఉదయం రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమార్చన ఉదయం 6 నుండి మధ్యాహ్నం ఒకటి గంట వరకు సామూహిక అభిషేకాలు, సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక అలంకారము సాయంత్రం 7:00 నక్షత్ర హారతి 7:30 గంటలకు నటరాజ కళాక్షేత్రం వారిచే నాట్య ప్రదర్శన లింగోద్భవ కాలంలో స్వామివారికి అభిషేకం, సోమవారం రోజున ఉదయం 8:00 గంటలకు స్వామి వారి కల్యాణం, అన్న ప్రసాద వితరణ సాయంత్రం పల్లకి నిర్వహించినట్లు తెలిపారు.

**ఆలయ చరిత్ర...**

పటాన్ చెరు సమీపంలోని శ్రీ మంజీర క్యాంపస్ లో మొట్టమొదటిగా 1976 సంవత్సరంలో కీర్తిశేషులు దైవజ్ఞులు శ్రీశైలం పంతులు ఈ దేవస్థానం స్థలంలో శ్రీ అంజనేయ స్వామి విగ్రహం లభ్యమైనది శ్రీశ్రీ మడుపతి శ్రీశైలం పంతులు తన శక్తికొలది చిన్ని ఆలయం ఏర్పాటు గావించారు. కొంతకాలానికి మల్లేపల్లి మటం సందయ్యచే నేడు దర్శనమిస్తున్న ఆంజనేయ స్వామివారి విగ్రహం ప్రతిష్ఠ గావించారు కాలక్రమేణా శ్రీశైలం పంతులుకి స్వప్నంలో శ్రీ రామలింగేశ్వరస్వామి సాక్షాత్కరించి ఈ ప్రదేశంలో తనకు ఒక ఆలయం నిర్మింపజేయమని ఆదేశించారు. నాటి నుండి శ్రీశైలం పంతులు పవిత్ర హృదయంతో భక్తితో అకుంఠిత దీక్షతో సేవా కృషితో అహోరాత్రులు కృషి చేయగా ఆయన స్వప్నం సహకారమగుటకు మంజీరా వాటర్ వర్క్స్ అధికారులు ఉద్యోగులు, భక్తుల సహాయ సహకారాలతో ఈ ప్రాంగణంలో 1986 నాటికి ఆలయం రూపుదిద్దుకుంది. నాటినుండి దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా శ్రీ రామలింగేశ్వర స్వామి వారు విరాజిల్లుతున్న సంతానం, ఉద్యోగం, విదేశీయానం వివిధ సమస్యలతో బాధపడుతున్న వారు దేవస్థాన ప్రాంగణంలో ముడుపుకట్టి 16 సోమవారాలు స్వామివారిని పూజించిన కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.



## పటాన్ చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ హవా

- గడ్డపోతారం, గుమ్మడిదల, ఇంద్రేశంలో బీఆర్ఎస్ ఘన విజయం
- జిన్నారంలో హంగ్, ఇస్నాపూర్ లో అతి పెద్ద పార్టీగా బీఆర్ఎస్
- కీలకం కానున్న స్వతంత్రుల మద్దతు

**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** పటాన్ చెరు నియోజకవర్గంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తన సత్తా చాటింది. గడ్డపోతారం, గుమ్మడిదల, ఇంద్రేశం మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని అధికారం చేపట్టబోతోంది. జిన్నారం,ఇస్నాపూర్ మున్సిపాలిటీలలో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాకపోవడంతో స్వతంత్రులతో పాటు బిజెపి మద్దతు కీలకంగా మారింది. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో మొత్తం 22 వార్డులకు గాను బీఆర్ఎస్ 15, కాంగ్రెస్ 4, బీజేపీ 2, స్వతంత్రులు ఒక స్థానం కైవసం చేసుకున్నారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో మొత్తం 18 వార్డులకు గాను బీఆర్ఎస్ 14, కాంగ్రెస్ మూడు, స్వతంత్రులు ఒక స్థానం గెలుచుకున్నారు. జిన్నారం మున్సిపల్ పరిధిలో మొత్తం 20 వార్డులకు గాను బీఆర్ఎస్ 8, కాంగ్రెస్ 6, బీజేపీ నాలుగు, స్వతంత్రులు రెండు స్థానాలు కైవసం చేసుకున్నారు.ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో మొత్తం 18 వార్డులకు గాను బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 6, బీజేపీ 2, స్వతంత్రులు ఒక స్థానం కైవసం చేసుకున్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో మొత్తం 26 వార్డులకు గాను బీఆర్ఎస్ పార్టీ 12, కాంగ్రెస్ 10, స్వతంత్రులు నాలుగు స్థానాలు కైవసం చేసుకున్నారు. మొత్తంగా చూస్తే పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయంలో కీలకపాత్ర పోషించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన అనంతరం కాంగ్రెస్లో చేరిన తన అనుచర వర్గాన్ని మొత్తాన్ని బీఆర్ఎస్ లోకి పంపడంతో పాటు నేరుగా బీఆర్ఎస్ అభ్యర్థులకు ప్రచారం చేయడం ఆ పార్టీకి బాగా కలిసి వచ్చింది అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోని సమన్వయ లోపం ఫలితాలపై తీవ్రంగా ప్రభావం చూపింది. కేంద్రంలోని అధికార బీజేపీ పార్టీ సైతం ఎట్టకేలకు 8 కౌన్సిలర్లు గెలుచుకొని తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేసింది. జిన్నారం మున్సిపాలిటీలో ఆ పార్టీ మద్దతు కీలకంగా మారింది.


## క్యూలైన్ భక్తులకు సమగ్ర సదుపాయాలు

- భక్తులతో కలిసి క్యూలైన్లో నిలబడి, సహపంక్తిగా భోజనం చేసిన జిల్లా కలెక్టర్




**శ్రీశైలం /నంద్యాల దీక్ష ప్రభ:** శ్రీశైలం క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉచిత క్యూలైన్ ద్వారా వచ్చే భక్తులకు అన్ని విధాలా సమగ్ర సదుపాయాలు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. భక్తుల సౌకర్యం, భద్రత, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ఏర్పాట్లు పటిష్ఠంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం సాధారణ భక్తులతో కలిసి ఉచిత క్యూలైన్లో ప్రయాణించిన జిల్లా కలెక్టర్, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో స్వామి, అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. క్యూలైన్లో భక్తులతో మమేకమై వారి అభిప్రాయాలు, సూచనలు స్వయంగా తెలుసుకున్నారు. దర్శన సమయం,క్యూలైన్ నిర్వహణ, తాగునీరు, వైద్య సదుపాయాలు, విశ్రాంతి ఏర్పాట్లపై భక్తులను అడిగి వివరాలు సేకరించారు.దర్శనానంతరం స్వామివారి ఉచిత లడ్డు ప్రసాదాన్ని భక్తులకు స్వయంగా పంపిణీ చేశారు. లడ్డు కౌంటర్ల వద్ద టోకెన్ విధానం, క్రమబద్ధమైన సరఫరా ప్రక్రియ, నిల్వలు, భక్తుల రద్దీ నియంత్రణ తదితర అంశాలను పరిశీలించారు. ప్రసాద పంపిణీ వేగవంతంగా, పారదర్శకంగా జరుగుతున్నదీ నిర్ధారించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అదనపు సిబ్బంది నియామకం, మార్గదర్శక బోర్డులు వంటి ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా,క్యూలైన్ ద్వారా భక్తులతో కలిసి దేవస్థానం నిర్వహిస్తున్న అన్నదాన సత్రానికి వెళ్లిన కలెక్టర్, సహపంక్తిగా కూర్చొని భోజనం చేశారు. భోజన నాణ్యత, వంటశాల పరిశుభ్రత, తాగునీటి సరఫరా, వడ్డింపు విధానం, కూర్చునే ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. భక్తులకు గౌరవప్రదంగా, వేగవంతంగా భోజనం అందేలా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు.బ్రహ్మోత్సవాల దృష్ట్యా రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ముఖ్యంగా పరిశుభ్రత, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సదుపాయాలు,తాగునీటి సరఫరా, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తుల సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన మార్పులు చేయాలని పేర్కొన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టామని, ప్రతి విభాగం నిరంతరం పర్యవేక్షణలో ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## నందికొట్కూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతంగా



**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** ఏపీ స్టేట్ బార్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం నందికొట్కూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. మొత్తం 54 మంది న్యాయవాదులు ఓటర్లుగా నమోదు కాగా, వారిలో 51 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు ఎన్నికల అధికారి శరభయ్య తెలిపారు. ఎన్నికలు సాఫీగా జరిగాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో లాయర్ జాకీర్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published,Edited, & owned by **Rathod Vinod Kumar** Published from **SNEHITHA PUBLICATIONS** Falcon Printing press, # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code :502220, Printed At Falcon Printing Press # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code: 502220, Editor: **Rathod Vinod Kumar**. RNI NO. TELTEL/2023/87655,Cell : 9550021491,7893532721, Gmail: deekshaprabhatelugudaily@gmail.com